# యేసు, మన దైవికరాజు

## (Jesus our Divine King)

**పాఠ్యోద్దేశం** : పరలోకంలో ఉండి క్రియాశీలుడైన (actively) రాజుగా సింహాసనాసీనుడై, పాలించే మెస్సీయాను మరియు సాతానునుండి, ధర్మశాస్త్రం నుండి దేవుని బిడ్డల్ని తిరిగి సంపాదించటం కోసమైన ఆయన ప్రణాళికలను బయలుపరుచుట.

## ఉపోద్ఘాతం

*సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగ యుగములు కలుగును గాక ఆమేన్.* 1 తిమోతి 1:17

*ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిప త్యము కంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగము నందు మాత్రమే గాక రాబోవు యుగమునందును పేరుపొందిన ప్రతి నామము కంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండ బెట్టు కొనియున్నాడు. మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది.*

ఎఫెసీ. 1:20-23

పై లేఖనములలోని సంగతులు అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో చెప్పబడినట్లు పెంతెకొస్తు దినమునకు ఒకవారం ముందుగా జరిగినాయని క్రీస్తు శిష్యుడు ఎరుగవలసివుంది. దేవుని రాజ్యమును గూర్చిన ఈ పాఠ్య క్రమంలో దైవికమైన చరిత్ర యొక్క క్రమణికను గూర్చిన ఆలోచనను కొనసాగించుదాం. యేసుక్రీస్తును సిలువ వేయునట్లు అన్యజనులను ప్రేరేపించుట ద్వారా దేవుని జనాంగమైన భౌతిక ఇశ్రాయేలీయులు ఒక జాతిగా తమ యొక్క చివరి పాత్రను ఎలా నిర్వహించారో అనేది మనం ఆలోచించిన చిట్టచివరి చారిత్రక సంఘటన. దయచేసి, నాల్గవ భాగము -ఏడవ పాఠము చూడండి. ఐదవ భాగంలో, ఇంతవరకు "క్రీస్తునందు" అనే యుగ మును స్థాపించాం. క్రీస్తు, తన రాజ్యా పౌరులను పాలించు నట్లు లోకములో నుండి వేరుచేసి క్రీస్తులోకి ప్రవేశింపచేస్తాడని మనం ఎరుగుదుము. దేవుని రాజ్య సింహా సనముపై రాజుగా ఉన్న క్రీస్తుయొక్క పరిపాలనకు సంబంధించి బైబిలులోని అసలు కథనమునకు వెళ్ళటానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నాం. యేసుకు పరలోకమందును, భూలోక మందును సర్వాధికారము ఈయబడినదని మన మెరిగినను మనమిప్పుడు **మానవ విశేషకమైన** దేవుని రాజ్యము లేక సంఘమును గూర్చి మాత్రమే ఆలోచన చేయబోతున్నాం (మత్తయి 28:18). అక్కడ యేసు నిత్య రాజ్యము కొరకు ఫలములను అభివృద్ధి చేస్తున్నాడు.

ఐదవ భాగంలో, ఇంతవరకు చర్చించుకొన్న పాఠాలలో చూపబడిన ఉపదేశాల్లోని విశ్వాసమే క్రైస్తవుల కోసం యేసు రాజుగా "క్రీస్తునందు" అనే యుగాన్ని రూపొందిస్తుంది. తదుపరి మన పాఠంలో ఈ ఉపదేశములు రాజ్యపౌరులమైన మనకోసం పనిచేయ టానికి దేవుని సముఖంలో క్రీస్తు ప్రధాన యాజకుడు కావలసిన అవసరాన్ని తెలుపు తుంది. ఈ పాఠంలో చురుకుగా పనిచేయు చున్న రాజుగా యేసును గూర్చి ఆలోచించు_దాం కాబట్టి, దేవుని పిల్లలను లోకము నుండి, సాతాను నుండి, మోషే ధర్మశాస్త్రము_నుండి తిరిగి సంపాదించటానికి ఆయన ఉపయోగించు ప్రణాళికలను మనం ఆలోచన చేద్దాము.

## పాఠము

ఈ పాఠ్యక్రమంలో ఇంతవరకూ చదువుకొనిన పాఠాలు అన్నింటితోను ఈ పాఠాన్ని చారిత్రాత్మకంగా సంబంధింపచేద్దాం. అందుకోసం, దేవుడు మానవులను సృష్టించటం లోని తన ఉద్దేశాలను సాధించటానికి ఆయన ఏం చేసాడో మనం క్లుప్తంగా పునఃశ్చరణ చేద్దాం. **ఏదెనుతోట** లోని జీవము, దేవుని రాజ్యంలో మానవుని యొక్కయు, దేవుని యొక్కయు సంపూర్ణమైన పాత్రను వర్ణించింది. దేవుడు తండ్రి పతనానికిముందు ఆదాము, హవ్వ దేవుని కుమారులై యుండి "తమ హృదయ వాంఛ"ను బట్టియేవారు దేవుని చిత్తమును అంగీకరించారు. కొంతకాలం తరువాత వారు "కావలసిన దానికంటే అధికంగా సాధించారు" మరియు మంచిచెడ్డల తెలివినిపొందారు. ఈ జ్ఞానాన్ని వారు సరిగా వినియోగించలేక పోయినందునను, వారు దేవుని ఆజ్ఞను మీరి నందునను, వారిక పాపులే. మానవుడు దేవునితో సహవాసం చేయటానికి మానవ విశేషకమైన దేవుని రాజ్యంలో ఇపుడు పాపపరిహారార్థబలి అవసరమైంది. దేవునిరాజ్య ఆత్మీయ స్థితిని దేవుడు మానవుడు కలిగి ఉండిన అత్యంత ఉన్నతస్థాయి ఆత్మీయస్థితి కోసం కొంత తక్కువస్థాయికి తగ్గించవలసి వచ్చింది. మోషే ధర్మశాస్త్ర విధానం ఆయన తగ్గించిన **అత్యంత తక్కువ స్థాయి** విధానం. పాప సమస్య ఆరంభమైన తరువాత తన ప్రజల విశ్వాసాన్ని ఆధారం చేసుకొని వారితో పనిచేయటానికి దేవుడు కోరుకొన్నాడు.

మానవులు మంచి చెడ్డల జ్ఞానమును కలిగిఉండి, పాపులైన పిమ్మట, "తాను ఇష్టపడిన" **కుటుంబ పెద్దల ద్వారా** దేవుడు తన రాజ్యమును కొనసాగించి ఉండుట చూడగలం. ఒక సందర్భంలో నోవహు ఒక్కడే దేవుని చిత్తము యొక్క స్వాధీనములో ఉండిన కుటుంబ నాయకుడు. ఆ సమయములో భూమి మీద కొనసాగుచున్న మానవ విశేషకమైన దేవుని రాజ్యమదే. దేవుడు తండ్రియై ఉండెను. నోవహు అతని కుటుంబము దేవుని పిల్లలుగా ఉండిరి. దేవుడు రాజై ఉండెను వారు ఆయన బిడ్డలు. వారాయన రాజ్య పౌరులై ఉండిరి. భూమి మీద దేవుడు తన యొక్క పథకాన్ని కొనసాగించిన మార్గం ఇదే. తన నిత్యరాజ్యంలో చేర్చుకోవటానికి దేవుడు

కుమారులు కావాలని కోరాడు మరియు, బైబిలు గ్రంథము లోని ప్రతీ విషయం ఈ గొప్పసత్యంతో సంబంధం కలిగి ఉంటుంది.

ఒక ప్రత్యేకమైన రీతిలో తన రాజ్యంగా పనిచేసే ఒక జనాంగమును స్థాపించ నారంభించిన సమయం ఒకటి చరిత్రలో ఆసన్నమయింది. తాను వినియోగించుకొన గోరిన కనాను భూభాగంలోనికి, కల్దీయుల ఊరను పట్టణంలో నుండి దేవుడు అబ్రా హామును ఎట్లు పిలిచెనో మనం ఇంతకు ముందే చూచినాము. ఇశ్రాయేలీయుల జనాంగం దేవునిని తమ రాజుగా కలిగి ఉండిరి మరియు, దేవునిరాజ్య పౌరులు దేవుని కుమారులై ఉండిరి (నిర్గమ. 4:22; 1 సమూ. 8:7). తరువాత దేవుడు తన కుటుంబాన్ని ధర్మ శాస్త్రం క్రిందికి తెచ్చాడు. దీనికి కారణం ఏమంటే, మెల్కీసెదకు క్రమములోని యాజకత్వం, ఆ క్రమాన్ని అనుసరించిన నియమమును కొనసాగించు టకు సరిపడు విశ్వాసము వారికి లేకపోవటమే (ఆది. 14:18, 26:5).

దేవుడు తాను మోషేకు అనుగ్రహించిన ధర్మశాస్త్రము కుమారత్వానికి యోగ్య మైనదికాదు. కావున అది తాత్కాలిక విధానమే. ఇశ్రాయేలు జనాంగంలో పరిస్థితులు చెడునుండి మరింత ఎక్కువ చెడుకు దిగజారి పోయాయి. తుదకు వారు దేవుని తృణీకరించి దైవికేతరుడైన రాజు కావలెనని కోరారు. అంతేకాదు వారు తమ కోరికను నెరవేర్చుకున్నారు. దైవికేతరులైన రాజుల కాలంలో రాజ్యం రెండుగా చీలిపోయింది. ఈ రెండు రాజ్యాలు చెరలోకి కొనిపోబడటానికి దేవుడు ఏర్పాట్లు చేసాడు. విభజన తరువాత ఇశ్రాయేలు రాజ్యం అని పిలువబడిన పదిగోత్రాల వారు కనుమరుగై పోయారు. బబులోను చెరలో నుండి యూదా జనాంగం యెరూషలేమునకు తిరిగి వచ్చిన కథతో పాతనిబంధన చరిత్ర ముగిస్తుంది. ఇతర జనాంగముల ఎదుటదేవునికి మహిమ కలగటానికి ఇశ్రాయేలీయులు చేసినది బహు కొంచెమే. చివరిగా కాలం సంపూర్ణం అయిందని దేవుడు నిశ్చయించుకొన్నాడు (గలతీ. 4:4). తన రాజ్యానికి సంబంధించిన మానవ విశేషకమైన రాజ్యం కోసమైన తన పథకాన్ని సంపూర్తి చేయటానికి దేవుడు తన కుమారుని పంపాడు క్రీస్తు సిలువవేయబడటానికి పూర్వం మోషే ధర్మ శాస్త్రం క్రింద ముప్పదిమూడు సంవత్సరాలు జీవించాడు. యూదుల చరిత్రయొక్క సంక్షిప్త వివరణ కోసం అపొస్తలుల కార్యములు ఏడవ అధ్యాయంలో వ్రాయబడిన స్తెఫను ప్రసంగాన్ని దయతో చదవండి.

ఇప్పుడు మనం క్రైస్తవ యుగానికి సంబంధించిన చరిత్రకు వస్తున్నాము. దేవుని రాజ్యానికి **రాజు క్రీస్తు,** మానవ సృష్టిలోని దేవుని ఉద్దేశమును సాధించటానికి అంత్య దినములైన ఆ దినములలో దేవుడు అనేకమైన మానవ పొరపాట్లను ఎట్లు సరిచేసాడో చూచుటకు ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నాము. దేవుని రాజ్యంలో అనేక మంది కుమారులను చేర్చటం దేవుని లక్ష్యం. అందువల్ల భూమి మీద దేవుని రాజ్యము కుటుంబంగా పనిచేయుటకెంత దగ్గరగా అగుపించునో అంత సన్నిహితముగా దేవుడు కోరిన ప్రభుత్వ విధానము వుంటుంది. యేసు ఇప్పుడు రాజై ఉండినను ఏదెను తోటలో మనం కనుగొనినదియు, దేవుడు కోరినదియునైన ఆ స్థితి పూర్తిగా కనిపించుట లేదు. దేవుడు నేరుగా మనలను ఏలుట లేదు, సంపూర్ణంగా మనలను దేవుడు ఏల నివ్వకుండునట్లు అనేక ఆటంకములను కలిగి ఉన్నాము. మనకు పాప పరిహారార్థ బలి ఇంకా అవసరమే.

తత్ఫలితంగా, దేవుడు తాను కోరిన స్థాయిలోకి మానవ విశేషకమైన తన రాజ్యాన్ని తీసుకొని రావటానికి ఆయన "మరొక కార్యం" చేయబోతున్నాడు. తన రాజ్యంపై యేసు పరిపాలనను ముగించబోతున్నాడు. కాలాంతం మరియు తీర్పు తరువాతఇది సంభవిస్తుంది. తన యొక్క నిత్య రాజ్యంలో ఒక భాగంగా మానవాళిలో కొందరిని దేవుడు పొందిన తరువాత ఆయన వారికి తండ్రిగా, రాజుగా వుంటాడు మరియు విశ్వాసులైన ప్రజలు ఆయన కుమారులుగాను, రాజ్యపౌరులుగాను వుంటారు. ఈ క్రింది లేఖనంలో పౌలు కొరింథీ పట్టణంలోని క్రీస్తుసంఘానికి ఇవే సంగతులు చెప్పాడు.

> *ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును ప్రథమ ఫలము క్రీస్తు తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రదికింపబడుదురు.* ***అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి*** *తన తండ్రియైన* ***దేవునికి రాజ్యము అప్పగించును;*** *అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదములక్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. దేవుడు సమస్తమును క్రీస్తు పాదములక్రింద లోపరచియుంచెను. సమస్తమును లోపరచబడియున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడియున్నదను సంగతి విశదమే. మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును*
> *1 కొరింథీ. 15:22-28*

క్రైస్తవ యుగాన్ని గూర్చి చదవటానికి ప్రయత్నం చేయటానికి పూర్వం రెండు సంగతులలో మనం ఏకీభవించవలసివుంది. ఒకటి అపొస్తలులకార్యములు రెండవ అధ్యాయంలో సంభవించిన సంగతులు ఈ యుగంలోనే సంభవించాయి. సువార్తలు క్రైస్తవ యుగంలో ఆరంభింపబడ్డాయని తలంచి చాలా మంది పొరపాటు చేసారు. అయినప్పటికి సువార్తలలోని చారిత్రకమైన సంఘటనలన్నీ మోషే యుగంలోని అంత్య దినాల్లో సంభవించాయి. యేసు ఆ యుగంలోనే జీవించాడు ఆ యుగంలోనే చని పోయాడు (గలతీ. 4:4,5).

రెండవ సంగతి ఏదంటే, యేసు రాజుగా పరిపాలన ఆరంభించిన రాజ్యం క్రొత్తది కాదు. సొలొమోను దేవుని రాజ్యముపై రాజుగా పరిపాలన చేసినాడు (1 దిన. 28:5). యూదులు

రాజ్యకుమారులై ఉండిరి కానీ ఒక జనాంగముగా అది వారి యొద్ద నుండి తొలగింపబడింది (మత్తయి 8:11,12; 21:43). ఏదో ఒక క్రొత్తపథకాన్ని దేవుడు తన మనస్సులో ఆరంభించలేదు. రాజ్యం అదే సంకల్పం అదే. కానీ దేవుడు మనకు దైవిక రాజును అనుగ్రహించాడు.

దేవుని రాజ్యానికి సంబంధించిన ప్రవచనం మరియు చరిత్ర అనువాటిలో రాజుగా యేసు ఎలా సరిపోతున్నాడో అప్పుడు మనం చూద్దాం. అపొస్తలులకార్యములు రెండవ అధ్యాయంలోని సంగతులు మీకు బాగా తెలియాలి. "షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు. అతని కాళ్లమధ్య నుండి రాజదండము తొలగదు. ..." అని యాకోబు చెప్పినప్పుడు తన యొక్క కుమారుడైన యూదా నుండి రాజ దండము కొనసాగునని ప్రవచించి ఉండెను (ఆది. 49:10). యేసుకు భౌతికంగా తల్లిదండ్రులైన యోసేపు, మరియలు ఇరువురూ యూదా గోత్రం వారే (మత్తయి 1:3; లూకా 3:33). "నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిర మగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును" అని దేవుడు దావీదుతో చెప్పాడు (2 సమూయేలు 7:16). మరియతో గబ్రియేలు దూత మాట్లాడుతూ, యేసుక్రీస్తును గూర్చి చెప్పాడు (లూకా 1:30-33). పరిశుద్ధాత్మచే నేరుగా నడిపింపబడినవాడై పేతురు గబ్రియేలుతో ఏకీభవిస్తున్నాడు (అపో. కార్య. 2:29-39). యేసుక్రీస్తు దావీదుకు, యూదాకు, అబ్రాహాముకు మరియు దేవునికి కుమారుడై ఉండెను (మత్తయి 1:1-18; లూకా 3:38).

చరిత్ర అంతటిలోను చెప్పబడిన అదే రాజ్యమును మనమిప్పుడు కలిగిఉన్నాము. అయితే యేసుక్రీస్తు అనే రాజు దైవికమైనవాడును క్రొత్తవాడునై ఉన్నాడు. అలాగే సరిహద్దులు మరింత విశాల మయ్యాయి. సొలొమోను పరలోకంలోను భూలోకంలోను తన రాజ్య సరిహద్దులను కలిగి ఉండలేదు. అయితే, అతడు నలువది సంవత్సరముల పాటు భూమిపై దేవుని రాజ్యంలో కొంత భాగాన్ని పరిపాలన చేసాడు. 2000 సంవత్సరాలపైగా దేవుని రాజ్యమును భూలోకంలోను పరలోకంలోను యేసు పరిపాలి స్తున్నాడు. తన శిష్యులకు ఆయన చెప్పినట్లుగానే అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో ఆరంభించినాడు.

> *మరియు ఆయన - ఇక్కడ నిలిచియున్నవారిలో కొందరు దేవునిరాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నా ననెను. మార్కు 9:1*

"... పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని" యేసు తన శిష్యులకు చెప్పాడు (లూకా 24:49). పరిశుద్ధాత్ముడు వచ్చినప్పుడు వారు ఆ శక్తిని పొందారు. అది యేసుక్రీస్తు పునరుత్థానుడై లేచిన తురువాత మొట్టమొదటి పెంతెకొస్తు దినమున జరిగింది (అపో. కార్య. 1:8; 2:1).

ఇప్పుడు మనం మనలను అడగవలసిన ప్రశ్న ఇదే **దైవికమైన మన రాజు యొక్క ప్రణాళికలు ఏమై ఉన్నాయి?** దేవుని యొక్క లక్ష్యము ఎల్లప్పుడు ఒక్కటే అని మనం జ్ఞాపకం చేసుకోవాలి. దేవుని రాజ్యంలో అనేకమంది కుమారులు కావాలి అనేదే ఆ లక్ష్యం. అలాగుననే సాతాను యొక్క గమ్యము కూడా ఒక్కటే. దేవునిరాజ్యంలోదేవుని కుమారులు ఉండకూడదు అనేదే వాడి లక్ష్యం. యేసుక్రీస్తు "క్రీస్తునందు" దేవుని రాజ్యమును ఏలుతున్నాడు. అలాగే లోకములో అనగా శక్తిగల దేవుని కుమారులు నివసించు చోటనే సాతానుడు తన పౌరులను ఏలుతున్నాడు. అయితే యేసు ఒకసారి ఇలా అన్నాడు. *"ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నదిఇప్పుడు లోకాధికారి బయటకు త్రోసివేయబడును" (యోహాను 12:31).*

రాజుగా అభిషేకింపబడటానికి యేసు ఆరోహణుడు కాక మునుపే ఆయన సాతానుతో రెండు గొప్ప యుద్ధాలు గెలిచాడు. యేసు తాను శోధింపబడిన కొండవద్ద ఒకమారును, సిలువకు అప్పగింపబడటానికి ముందు రాత్రి గెత్సేమనే వనమునందు ఇంకొక మారును గెలిచాడు (మత్తయి 4:10; హెబ్రీ 2:14). అపొస్తలుల కార్యముల గ్రంథమంతటిలో క్రీస్తు తన కార్యక్రమాలను నిర్వహించటం గమనిస్తే ఆయన తన రాచరికపు తొలిదినాలలో సాతానును పదే పదే మోదుటకైన ఆయన ప్రణాళికలను మనం అర్థం చేసుకొనగలము. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలోని సంఘటనలు పరలోకం నుండి జారీ చేయబడిన యేసు ఆజ్ఞలనుబట్టి సంభవించాయి.

దేవుని రాజ్య సువార్తికులను, ఉపదేశకులను నడిపించునట్లు క్రీస్తు పరిశుద్ధాత్మను పంపించాడు. లోకంలో యేసు వుండినపుడు తన పన్నెండు మంది శిష్యులకు మంచి తర్ఫీదు ఇచ్చినను వారియొక్క జ్ఞాపకశక్తి, జ్ఞానములపై రాజ్యసువార్త ప్రకటనను ఆయన ఆధారం చేయలేదు. భూమి మీద ఉండగనే వారిని నడిపించటానికి పరిశుద్ధాత్మను పంపెదనని ఆయన వారితో చెప్పాడు.

> *ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. యోహాను 14:26*

> *అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్ళిపోవుటవలన మీకు ప్రయోజన కరము నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు నేను వెళ్ళినయెడల ఆయనను మీ యొద్దకు పంపుదును. ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని యూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళ్ళుటవలన మీరిక నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు, ఈ లోకాధికారి తీర్పు పొందియున్నాడు గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొనజేయును. యోహాను 16:7-11*

శిష్యులు ఎచట కనిపెట్టాలో, ఎంతకాలం కనిపెట్టాలో, పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు ఏం చేయటానికి పరిశుద్ధాత్మ కోసం ఎదురు చూడాలో యేసు తన శిష్యులకు చెప్పాడు (లూకా 24:46-49; అపో. కార్య. 1:6-8). పరిశుద్ధాత్మ వారి మీదికి దిగేంత వరకూ వారు యెరూషలేంలో

కనిపెట్టాలి. పరిశుద్ధాత్మరాక, మరియు దైవికమైన రాజుతో ఇశ్రాయేలీయులకు దేవుని రాజ్యం పునరుద్ధరించబడటం అపొస్తలులకార్యములు రెండవ అధ్యాయంలో చూడగలం. అప్పటినుండి క్రీస్తు ప్రణాళికలు ఎక్కువగా నెర వేర్చ బడటం మనం చూడగలం. ఆయన వెంటనే ఇశ్రాయేలీయులకు క్రొత్త నిబంధన అనుగ్రహించాడు (హెబ్రీ. 8:8-13). ఆరోజు మూడవేల మంది క్రొత్త నిబంధనను అంగీకరించారు. వారు మోషే ధర్మశాస్త్రము నుండి విడుదల పొంది రక్షింపబడిన వారితో చేర్చబడ్డారు (అపొ. కార్య. 2:47; రోమా 7:4-6). ధర్మశాస్త్ర విధాతగా మోషే బయటకివెళ్లటం. క్రీస్తులోనికి రావటం సంభవించింది (అపొ. కార్య. 3:22). అయిన ప్పటికీ, అబ్రాహాముస కీయబడిన వాగ్దానం తొలగింపబడకపోవటం ప్రత్యేకంగా గమ నించాలి. అబ్రాహాముస కీయబడిన వాగ్దానం స్థిరం. ఈనాడు ఏలాగు అది దేవునిచే గౌరవింపబడుతుందో అలాగే అప్పుడు కూడా అది ఘనపరచబడింది. కొందరు అనుకొంటున్నట్లుగా అవి యేసుక్రీస్తు రెండవమారు వచ్చునప్పుడు గౌరవింపబడవు. రాజైన యేసుద్వారా అవన్నియు నెరవేర్చబడినవని ఈ క్రింది లేఖనంలో చూడగలం. యూదులు క్రైస్తవులు కాగలిగే అవకాశాన్ని ఆయన అనుగ్రహించి దీనిని చేసాడు.

> *ఆ ప్రవక్తలకును, దేవుడు అబ్రాహాముతో -నీ సంతానమందు భూలోక వంశము లన్నియు ఆశీర్వదింపబడునని చెప్పి మీ పితరులతో చేసిన నిబంధనకును, మీరు వారసులై యున్నారు.*
> *అపొ. కార్య. 3:25*

వాగ్దానసంబంధులైన ఇశ్రాయేలీయులు మోషే ధర్మశాస్త్రం నుండి విడుదల పొంది, ధర్మశాస్త్రము ఇవ్వబడక పూర్వం దేవునితో వారనుభవించిన సంబంధానికి తిరిగి వచ్చారు (గలతీ. 4:20-31). అబ్రాహాము నుండి యేసు వరకు విశ్వాసులైన యూదులే **నిజమైన దేవుని ఇశ్రాయేలై ఉండిరి.** రోమా. 9:6లో పౌలు చెప్పినట్లు "ఇశ్రాయేలు సంబంధులందరు ఇశ్రాయేలీయులు కారు." మానవ విశేషకమైన దేవుని రాజ్యంలో అసలైన సున్నతి నేటికినీ కొనసాగుతూనే ఉంది.

> *ఎందుకనగా శరీరము ఆస్పదము చేసికొనక దేవుని యొక్క **ఆత్మ** వలన ఆరాధించుచు, క్రీస్తు యేసు నందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము.* *ఫిలిప్పీ. 3:3*

రాజైన యేసు తాను పాలించిన ఆరంభ దినాలలో సాధించిన మరొక ప్రణాళిక ఏమంటే, ఆ కాలంలో చేయబడిన **అద్భుతాలతో** తన నామాన్ని సంబంధింపచేసుకొని దేవుని ప్రజలతో తనను తాను గుర్తింపచేసుకొనుటయే. ఈ క్రింది లేఖనాన్ని ఆలోచిం చండి. ఒక ఉదాహరణ అపొ. కార్య. 3:6లో కనబడుతుంది, "అంతట పేతురు వెండి బంగారములు నా యొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను; నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి," ఇలా అతడు చెప్పిన తరువాత ఆ పుట్టు కుంటివాడైన మనుష్యుడు నడుస్తూ దేవుడ్ని స్తుతిస్తున్నాడని సాక్ష్యమిచ్చిన తరువాత, వారు విస్మయమొంది పరవశులైరి.

> *పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను - ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై ఎందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంతశక్తిచేతనైనను భక్తిచేతనైనను నడవను వీనికి బలమిచ్చినట్లుగా మీరెందుకు మాతట్టు తేరి చూచుచున్నారు? అబ్రాహాము ఇస్సాకు యాకోబు అనువారి దేవుడు, అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచియున్నాడు మీరాయనను అప్పగించితిరి, పిలాతు ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు మీరు అతనియెదుట ఆయనను నిరాకరించితిరి.* *అపొ. కార్య. 3:12,13.*

ప్రతీ పౌరుడు కార్యనిర్వహణలో నాయకుని యొక్క శక్తియందు నమ్మకముంచ వలసి ఉంది. **ప్రకృతి మీద తనకు శక్తిగలదని యేసు కనుబరచినాడు.** సందేశమునకు ప్రజలు ఆసక్తి కనుబరచి వినేటట్లు చేసే ప్రయోజనకరమైన సాధనమే అద్భుతము. ఎందుకంటే, ప్రకృతి నియమమును ప్రజలు సాధారణంగా గౌరవిస్తారు. ప్రజలు తమకు క్షేమాన్ని ఇచ్చేవారిని విశ్వసిస్తారు. సాధారణంగా ప్రకృతి సూత్రం యొక్క విధానాన్ని ఒక అద్భుతం మార్పు చేస్తుంది. ఒక ప్రకృతి సూత్రాన్ని అద్భుతం అధిగ మించినపుడు ఆ అద్భుతం ఎవరు చూసారో వారు అద్భుతాన్ని చేసిన వాని మాటలు వినటానికి ఆసక్తి కనుబరుస్తారు. యేసు నామంతో తాము చేసిన అద్భుతాలను సంబంధింప చేయటానికే అపొస్తలులు ఎక్కువగా జాగ్రత్తపడ్డారు. సాతానుపై క్రీస్తు దండెత్తినప్పుడు ఇదే జరిగినట్లు అపొస్తలులు కార్యముల గ్రంథ మందంతటా చూడగలం. (అపొ. కార్య. 3:6లో ఒక ఉదాహరణ వుంది "అంతట పేతురు, వెండి బంగారములు నా యొద్దలేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని" చెప్పెను. క్రీస్తు మొదటిగా, అత్యంత విశ్వాసులైన యూదులను (most faithful Jews) మోషే ధర్మశాస్త్రము నుండియు, వారి పాపముల నుండియు వారిని విడిపించటానికి ఆరంభించినాడు.) తరువాత ఇశ్రాయే లీయుల చెదరి నశించిపోయిన వారిని రక్షించటానికి తన సువార్తికులను పంపించాడు (అపొ. కార్య. 4:4). వారు ధర్మశాస్త్రము నుండియు, తమ పాపముల నుండియు విడుదల పొందవలసిన వారై ఉండిరి. చివరిగా తమ పాపాల నుండి **అన్యులను** విడిపించి దేవుని రాజ్యానికి చేర్చునట్లు రాజైన యేసు సంసిద్ధుడైనాడు. అందువలన మరణము నుండియు, సాతాను నుండియు వారిని విడిపించినాడు (అపొ. కార్య. 10:1-4). రాజు తాను భూమిని విడిచి వెళ్ళక పూర్వమే యుద్ధము కొరకైన భౌగోళిక ప్రణాళికను సిద్ధపరచినాడు. ఈ క్రింది లేఖనాన్ని పరిశీలించండి.

> *అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్ష్యులైయుందురని వారితో చెప్పెను.* *అపొ. కార్య. 1:8*

అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలోని సంఘటనలు జరిగిన తరు వాత, ఆరంభ సంవత్సరాలలో పరిశుద్ధాత్మ ద్వారా జరిగించటానికి మన రాజు పరలోకం నుండి అనేకమైన కార్యక్రమాలను అనుగ్రహించాడు. క్రైస్తవులుగా మనం యేసును కార్యహీనుడైన రాజుగా కాక కార్యశూరుడైన రాజని గుర్తింపవలసి ఉన్నది. అపొస్తలుల కార్యముల గ్రంథంలో మనం చదివే గొప్ప యుద్ధసేనలను ఆయన పరలోకంలో ఉంటూనే పరిశుద్ధాత్మ ద్వారా నడిపించాడు (యోహాను 16:13).

మన రాజు యొక్క లక్ష్యము తన తండ్రి యొక్క చిత్తాన్ని నెరవేర్చటమే (యోహాను 5:19). **ఒక కుటుంబంగా పనిచేసే** తన రాజ్యాన్ని భూమి మీద ఎల్లప్పుడును కలిగి ఉండుటే దేవుని లక్ష్యమై ఉందని మనం చూచినాము. మొదటి శతాబ్దంలో తండ్రియైన దేవుని కోసం యేసు సాధించింది ఇదే. పాపులు లోకములో నుండి క్రీస్తుయేసులోనికి పిలువబడ్డారు. దేవుని రాజ్యము ప్రకటింపబడింది "పిలువబడినవారే" దాని ఫలితం (అపొ. కార్య. 8:12). "సంఘము" అనే మాట యొక్క సరియైన ప్రయోగం ఇదే. ఈ ప్రజలు కుటుంబంవంటి వర్గముగా పనిచేసారు. చివరికి, మనరాజు ప్రతీ స్థానిక సంఘములోను పెద్దలను నియమించాడు (అపొ. కార్య. 14:23). **వారు దేవుని కుటుంబమై ఉండిరి**. వారు తమ రాజైన క్రీస్తు శరీరంగా పనిచేసారు. ఈ క్రింది లేఖనం ఈ భావాన్ని చూపిస్తుంది.

> *కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూల రాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు. ప్రతీ కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధ మైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూల ముగా దేవుని నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. ఎఫెసీ. 2:19-22*

ఏదెను తోటలో మానవుడు పతనమైన తరువాత దేవుని ప్రజల కోసం దేవుడు క్రీస్తు ద్వారా అత్యంత శ్రేష్ఠమైన వాతావరణాన్ని అనుగ్రహించాడు. మానవ విశేషకమైన దేవుని రాజ్యాన్ని వాక్యం యింకా నడిపిస్తూనే వుంది. అయితే, మనం వాక్యమును ఎవరు ఇచ్చారో కూడా జ్ఞాపకం చేసుకోవాలి. "ప్రభువా! మేమెవని యొద్దకు వెళ్ళు దుము. నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు" అని సీమోను పేతురు ప్రభువుతో చెప్పాడు (యోహాను 6:68). మన రాజు జీవిస్తున్నవాడైయుండి ఆయన తన రాజ్య మును చురుకుగా పనిచేయునట్లు పరలోకము నుండి నడిపించటం కొనసాగిస్తు న్నాడు. దేవుని రాజ్యము మీద ఇప్పటి ప్రస్తుత దైవికరాజు యొక్క పరిపాలనను మరియు ప్రణాళికలను అర్థం చేసుకోవడానికి దయచేసి మరలా ఐదవ భాగమందలి ఉపోద్ఘాతమును చదవండి. మానవుల యొక్క గొప్ప పునరుత్థానము మరియు తీర్పు కొరకు యేసుక్రీస్తు యొక్క చివరి ప్రణాళిక అనేది ఆకాశమందు ఆయన రెండవ మారు కనపడటమే. దయచేసి మత్తయి 25:31-46 చదవండి. ఈ గొప్ప సంఘటన ఆరవ భాగములో మన అధ్యయనమై ఉంటుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయంలో వ్రాయబడిన సంగతులు సంభ వించటానికి కొద్ది దినములకు ముందు పరలోకమందేమి జరిగింది?
2. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయానికి ముందున్న దేవుని రాజ్యమును గూర్చి క్లుప్తవివరణ ఇవ్వండి.
3. మానవ విశేషకమైన దేవుని రాజ్యం కోసం ఆదర్శవంతమైన ప్రభుత్వ విధానమేది? ఈ కాలములో ఉన్న సమస్య ఏది?
4. క్రొత్తదైన మరో రాజ్యాన్ని యేసు ఏలలేదని మనకెట్లు తెలిస్తుంది. అయితే, ఏయే విషయాలు క్రొత్తవి?
5. గబ్రియేలు, పేతురు ఎట్లు ఏకీభవించినారు?
6. మార్కు 9:1 ప్రకారం దేవుని రాజ్యం యింకను మానవాళికి లభ్యం కానియెడల యేసుతో కలిసి భౌతిక ప్రయాణం చేసిన వారి వయస్సు ఇప్పటికి ఎంతౌతుంది?
7. యేసుక్రీస్తు కాక మరెవరు రాజ్యమును కలిగిఉన్నారు? ఇప్పటివరకు వానిని యేసు ఎట్లు జయించుచున్నాడు?
8. మొదటి శతాబ్ధకాలంలో పరిశుద్ధాత్మని వినియోగించుకోటానికి రాజైన యేసు అనుసరించిన ప్రణాళిక ఏమైఉంది?
9. అపొస్తలుల కార్యములు గ్రంథములో వ్రాయబడినట్లు తన రాజ్యం కోసం యూదులను సంపాదించటానికి యేసుయొక్క ప్రణాళిక ఏమైఉండెను?
10. అబ్రాహాముకు ఈయబడిన వాగ్దానాలు "అందుబాటులో" ఉండగానే ధర్మశాస్త్రాన్ని ఇచ్చిన వాడుగా మోషే ఎందుకు "బయటకి" పంపబడినాడు?
11. తాము చేసిన అద్భుతములను యేసునామంతో అపొస్తలులు ఎందుకు జోడించినారు?
12. అపొస్తలుల కార్యములలో, దేవుని రాజ్యంపై రాజుగా యేసు ఎట్లు సాతానుపై యుద్ధములు నడిపించినాడు?
13. సంఘము, శరీరము, దేవుని కుటుంబము అనే మాటలు ఎట్లు దేవుని రాజ్యానికి సంబంధిస్తాయి?
14. కార్యశూరుడుగా యేసు దేవుని రాజ్యమును నేడు ఎట్లు పాలిస్తున్నాడు?
15. రాజుగా, నేడు యేసు నెరవేర్చుచున్న తండ్రియైన దేవుని యొక్క లక్ష్యం ఏమిటి?